జిల్లా అగ్నిమాపక అధికారిగా సుధాకర్

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న జిల్లా అగ్నిమాపక అధికారి సుధాకర్

కామారెడ్డి, జూలై 31 : కామారెడ్డి జిల్లా అగ్నిమాపక అధికారిగా సుధాకర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం కలెక్టర్ ఆశీస్ సంగ్వాన్‌ను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈయ న చీఫ్ ఆఫీస్ నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. సీడీటీఐ డిపార్ట్‌మెంట్ పునర్వవస్థీక రణలో భాగంగా కామారెడ్డి జిల్లాకు నియామక మయ్యారు.

బాన్సువాడ డీఏవోగా విజయ్ కుమార్

బాన్సువాడ డీఏవోగా బాధ్యతలు స్వీకరిస్తున్న విజయ్‌కుమార్

బాన్సువాడ, జూలై 31 : బాన్సువాడ డివిజన్ రెవెన్యూ కార్యాలయంలో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి (డీఏవో)గా పడాల విజయ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో డీఏవోగా విధులు నిర్వహించిన సువర్ణ రామారెడ్డి తహసీల్దార్‌గా బదిలీపై వెళ్లారు. ఆదిలాబాద్ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన విజయ్ కుమార్ బాన్సువాడ డీఏవోగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా బాన్సువాడ ఆర్డీవో రాథోడ్ రమేశ్ బాధ్యతలు స్వీకరించిన అధికారికి, బదిలీపై వెళ్తున్న అధికారి ణికి శాలువాతో సిబ్బందితో కలిసి సన్మానించారు. కార్యక్రమంలో బాన్సువాడ తహసీల్దార్ వరప్రసాద్, సిబ్బంది ప్రియాంక, డివిజన్ ధరణి ఆపరేటర్ జగన్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, శేఖర్, సాయిలు, రజనీకాంత్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

బీడీ కార్మికులకు జీవన భృతి చెల్లించాలి

బాన్సువాడ, జూలై 31 : 2014 ఫిబ్రవరి 28 బీడీ కార్మికుల కటాఫ్ తేదీ ఎత్తివేసి, బీడీ పరిశ్రమల్లో పనిచేసే అందరికీ రూ.4,016 జీవన భృతి అందించాలని తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధిరాములు డిమాండ్ చేశారు. బాన్సువాడలోని శ్రీవేంకటేశ్వర ఆలయ సముదాయంలో బీడీ కార్మికులతో కలిసి బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని బీడీ పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, ప్యాకర్లు, బట్టి, చాటన్, టేకేదార్ తదితర కార్మికులకు రూ.2,016 జీవన భృతిని ఇవ్వకుండా 2018 ఫిబ్రవరి 28 కటాఫ్ డేట్ పెట్టడం మూలంగా 2015 మార్చి నుంచి పీఎఫ్ నంబర్లు ఉన్నవారికి ఇప్పటి వరకు జీవన భృతి రాలేదని చెప్పారు. కార్యక్రమంలో బీఎల్‌టీయూ సంఘం ప్రతినిధులు ఆంజనేయులు, రాష్ట్ర కోశాధికారి సయ్యద్, జిల్లా నాయకుడు గంగాధర్, టేకేదార్ యూనియన్ జిల్లా నాయకులు సురేందర్, బాలకృష్ణ, శంకర్, గిరిబాబు, సంగమేశ్వర్, లక్ష్మణ్‌గౌడ్, పరమేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతి పనుల పరిశీలన

బీబీపేట్, జూలై 31: గ్రామాల్లో పల్లె ప్రగతి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీవో కృష్ణ అన్నారు. మండలంలోని తుజాల్‌పూర్ గ్రామంలో పల్లె ప్రగతి పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులు చేయించాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వర్షం నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌కు సూచించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్యుడిని నియమించండి సారూ..!

- వెటర్నరీ డాక్టర్ లేక మూతపడ్డ పశువైద్యశాల
- మూగ జీవాలకు అందని వైద్యం

పెద్దకొడప్‌గల్‌లో మూసిఉన్న పశు వైద్యశాల

పెద్దకొడప్‌గల్, జూలై 31: డాక్టర్ లేక మూగ జీవాలకు వైద్యం అందడం లేదు. వైద్య కోసం పశువులను దవాఖానకు తీసుకువస్తున్న రైతులు.. ఇక్కడ సిబ్బంది కోసం పడిగాపులు కాయాల్సి వస్తున్నది. మండల కేంద్రం, పరిసర గ్రామాల పశువులకు వైద్యం అందని ద్రాక్షలా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో పశు వైద్యశాల ఉన్నప్పటికీ వైద్యం అందించే నాథుడే కరువయ్యాడు. పశువైద్య సిబ్బంది ఉన్నప్పటికీ సకాలంలో వైద్యశాల తెరిచి వైద్యం అందించకపోవడంతో పాడిరైతులు నిరాశ చెందుతున్నారు. ప్రభుత్వం లక్షల రూపాయలను వెచ్చించి మందులు సరఫరా చేస్తున్నా.. ఇక్కడ పశువైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో సరైన సేవలు అందడం లేదు. పశువులను వైద్యం కోసం తీసుకువచ్చి.. ఇక్కడ సరైన సేవలు అందించకపోవడంతో వెనుతిరిగి పోవాల్సి వస్తున్నదని మండల పశుపోషకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పర్యవేక్షించి పశువులకు సరైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బాధితులకు భరోసా కల్పించాలి

సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ సింధూశర్మ

బాన్సువాడ, జూలై 31 : సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే భరోసా కల్పించాలని ఎస్పీ సింధూశర్మ అన్నారు. బాన్సువాడలోని పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ బుధవారం తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ సిబ్బంది, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. 'డయల్ 100'కు ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. బాన్సువాడ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో కృష్ణ, రూరల్ సీఐ సత్యనారాయణగౌడ్, ఎస్సై జగన్నాథం, ఏఎస్సై రాములు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హాస్టల్‌ను పరిశీలించిన ప్రిన్సిపాల్

భిక్కనూరు, జూలై 31 : తెలంగాణ విశ్వ విద్యాలయంలోని దక్షిణ ప్రాంగణంలో ఉన్న బాలుర హాస్టల్‌ను వార్డెన్ డాక్టర్ యాలాద్రి, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌గౌడ్ బుధవారం పరిశీలించారు. సిబ్బందికి ప్రిన్సిపాల్ సుధాకర్‌గౌడ్ గ్లౌజులు పంపిణీ చేశారు. డాక్టర్ నారాయణ కేర్ టేకర్ వేణు, విద్యార్థులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారులకు సన్మానం

బిచ్కుంద డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ చంద్రముఖల్జిని సన్మానిస్తున్న జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

ఎల్లారెడ్డి రూరల్/ రామారెడ్డి/ బిచ్కుంద, జూలై 31: ఎల్లారెడ్డి డిప్యూటీ డీఎంహెచ్‌వో కార్యాలయంలో బదిలీపై వెళ్తున్నవారిని బుధవారం సన్మానించారు. బదిలీపై వెళ్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో శోభారాణి, ఆప్తాలమిస్ట్ హరికిషన్‌రావు, ఆరోగ్య బోధకుడు దస్తీరాం, యూడీసీ నీలానాయక్‌ను ఆర్‌బీహెచ్‌కే, మత్తమాల పీహెచ్‌సీ సిబ్బంది కలిసి సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ క్రాంతి, డాక్టర్ సంగీత, ఆర్‌బీహెచ్‌కే, మత్తమాల పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు. రామారెడ్డి మండలం ఉప్పల్‌వాయి ఎస్సీ హాస్టల్ మెట్రిన్‌గా విధులు నిర్వహిస్తున్న మమత ఇటీవల సిరిసిల్లకు బదిలీ అయ్యారు. ఆమెకు మాజీ సర్పంచ్ కొత్తోళ్ల గంగారాం, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గురజాల నారాయణరెడ్డి బుధవారం శాలువా కప్పి, జ్ఞాపికను అందజేశారు.

బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ చంద్రముఖల్జీ బదిలీ కావడంతో.. జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే బీఆర్ఎస్ నాయకులతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ నాల్చార్ రాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకట్‌రావు దేశాయ్, బస్వరాజ్ పటేల్, బొమ్మల లక్ష్మణ్, చేతన్, పవన్ పాల్గొన్నారు.

రామారెడ్డి ఎస్సై బదిలీ

రామారెడ్డి, జూలై 31: రామారెడ్డి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న విజయ్‌కొండ మద్నూర్ మండలానికి బదిలీ అయినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. మెదక్ జిల్లా పాపన్నపేట్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నరేశ్‌ను రామారెడ్డికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయినట్లు సమాచారం.

'గడ్డిమందు కొడితే పంట ఎండిపోయింది'

పెద్దకొడప్‌గల్, జూలై 31: గడ్డి మందును పిచికారీ చేయడంతో మక్క పంట ఎండిపోయిందని ఏఈవో రూప తెలిపారు. మండలంలోని బేగంపూర్ శివారులో రైతు లంబాడి చందు రెండు ఎకరాల్లో సాగుచేస్తున్న మక్క పంట ఎండిపోవడంతో ఆమె బుధవారం పరిశీలించారు. మక్కకు గడ్డిమందు పిచికారీ చేయడంతోనే ఎండిపోయిందని, ఈ విషయమై కంపెనీ అధికారులకు సమాచారం అందించామని, ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. పురుగు మందులు విక్రయించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

ఎంపీడీవో ఉద్యోగ విరమణ

దోమకొండ, జూలై 31: దోమకొండ ఎంపీడీవో రమేశ్ బుధవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సంద ర్భంగా ఎంపీడీవోకు కార్యాలయ సిబ్బంది, మాజీ ప్రజాప్రతినిధులు కలిసి సన్మానించారు. కార్యక్ర మంలో మండల ప్రత్యేకాధికారి భాగ్యలక్ష్మి, ఎంపీవోలు ప్రవీణ్, తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మాజీ ప్రజాప్రతినిధు లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాల పదార్థాల తయారీపై పాడి రైతులకు శిక్షణ

పాల ఉత్పత్తులపై తయారు చేసిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అధికారులు

కామారెడ్డి, జూలై 31: జిల్లా కేంద్రంలోని డెయిరీ టెక్నాలజీ కళాశాలలో పాల పదార్థాల తయారీపై జిల్లాలోని పలువురు రైతులకు బుధవారం శిక్షణ ఇచ్చారు. ఆస్ట్రేలియన్ అల్యుమ్ని గ్రాంట్, పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్, ఆస్ట్రేలియన్ అల్యుమ్ని గ్రాంట్ గ్రహీత డాక్టర్ కొండల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలను విక్రయించకుండా, పాల పదార్థాలను అమ్మితే ఎక్కువ లాభాలు పొందవచ్చన్నారు. పాలతో దూద్‌పేడ, కలాఖండ్, పన్నీర్, బాసుంది తదితర ఉత్పత్తులను తయారు చేసుకోవచ్చని సూచించారు. మొత్తం 25 మంది రైతులకు శిక్షణను ఇచ్చారు. అనంతరం దేశీయ పాల ఉత్పత్తుల తయారీపై ప్రచురించిన పుస్తకాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో డెయిరీ టెక్నాలజీ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శరత్ చంద్ర, ప్రొఫెసర్ శశికుమార్, అధ్యాపకులు డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ సాహిత్యరాణి, శరత్, శైలజ, స్వాతి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

3న జాబ్‌మేళా

బాన్సువాడ, జూలై 31 : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో ఈ నెల 3న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జయకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ సహకారంతో కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ నిర్వహిస్తున్న టెక్‌బీ ప్రోగ్రాం డీపీవో (డిజిటల్ ప్రాసెస్)లో 2023-24లో ఇంటర్ పూర్తి చేసిన బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ, ఒకేషనల్ (కంప్యూటర్ సైన్స్) విద్యార్థులు అర్హులని తెలిపారు. http//regestretions.hcltechbee.com వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 8074065803 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ బిల్లులను చెల్లించాలి

నస్రుల్లాబాద్, జూలై 31 : బాన్సువాడ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల బిల్లులు ఎందుకు ఇవ్వడంలేదో వివరణ ఇవ్వాలని బీజేపీ బీర్కూర్ మండల నాయకులు బుధవారం బీర్కూర్ తహసీల్దార్ లతకు వినతి పత్రం అందజేశారు. సామాన్య కుటుంబాలు సొంత భూములు అమ్ముకుని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి రోడ్డున పడ్డారని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఇవ్వకపోతే బాన్సువాడ హౌసింగ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. యోగి, బీరు గొండ, బస్వరాజ్, సాయిబాబా లబ్ధిదారులు ఉన్నారు.

'ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ'

ఎల్లారెడ్డి రూరల్, జూలై 31: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం చేస్తున్న రైతు రుణమాఫీ దేశంలోనే రికార్డు అని ఆ పార్టీ నాయకుడు వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద మొత్తంలో రుణమాఫీ జరుగలేదన్నారు. ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని తెలిపారు. సమావేశంలో నాయకులు నాగం పరంధాములు, హఫీజ్ పటేల్, చిరంజీవి, కాశీరాం, జైపాల్‌రెడ్డి, భూషణం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎల్లారెడ్డిలో రక్తదాన శిబిరం

ఎల్లారెడ్డి రూరల్, జూలై 31: ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు జన్మదినం సందర్భంగా గురువారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు బుధవారం తెలిపారు. తలసేమియా, సికిల్‌సెల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిబిరంలో రక్తదానం చేయదలచిన వారిపేర్లు, సెల్ నెంబర్లను 9391405111, 9542691493కు కాల్ చేసి నమోదు చేయించుకోవాలని కోరారు.

జిల్లాలో జోరుగా వన మహోత్సవం

- డీఆర్డీవో చందర్‌నాయక్
- జిల్లావ్యాప్తంగా 80శాతం మొక్కలు నాటడం పూర్తి

నాగన్న బావి వద్ద ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న డీఆర్డీవో

లింగంపేట, జూలై 31: జిల్లాలో వన మహోత్సవం జోరుగా సాగుతున్నదని, ఇప్పటివరకు 80శాతం మొక్కలను నాటడం పూర్తయ్యిందని డీఆర్డీవో, జడ్పీ సీఈవో చందర్‌నాయక్ అన్నారు. మండలంలోని నల్లమడుగు గ్రామంలో నిర్వహించిన వన మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. లింగంపేటలోని నాగన్న బావిని సందర్శించారు. నాగన్న బావి వద్దకు ఫార్మేషన్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. వంద రోజుల ఉపాధి పని పూర్తి కాని కూలీలతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాలో 26లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అందులో గ్రామీణాభివృద్ధి శాఖకు 17.88లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకోగా.. 14.50లక్షల మొక్కలు నాటడం పూర్తయ్యిందని తెలిపారు. వన మహోత్సవం లక్ష్యం పూర్తి చేయడానికి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. తక్కువ మొక్కలు నాటిన గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించి లక్ష్యం చేరుకుంటామని తెలిపారు. ఆయనవెంట ఎంపీడీవో నరేశ్, ఎంపీవో మలహరి, ఏపీఎం చామంతి శ్రీనివాస్, ఏపీవో అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

పంటల వివరాల నమోదు

గాంధారి, జూలై 31: వానకాలంలో రైతులు సాగుచేస్తున్న పంటల వివరాలను ఏఈవోలు స్థానిక రైతువేదికల్లో నమోదు చేసుకుంటున్నారు. మండల కేంద్రంతోపాటు పొతంగల్ కలాన్ రైతు వేదికల్లో ఏఈవోలు ప్రకాశ్ షోయబ్ హైమద్ బుధవారం పంటల వివరాలను నమోదు చేసుకున్నారు. రైతులు తప్పకుండా పంటల వివరాలు నమోదు చేయించుకోవాని సూచించారు.

గంజాయి సాగుచేసినా, విక్రయించినా చర్యలు తప్పవు

అవగాహన కల్పిస్తున్న పోలీసులు

పెద్దకొడప్‌గల్, జూలై 31: గంజాయి సాగు చేసినా, విక్రయించినా కఠన చర్యలు తప్పవని ఎస్సై మహేందర్ అన్నారు. మండలంలో పోచారం తండా ప్రజలకు గంజాయిపై బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సాయిశివ, శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

గాంధారి, జూలై 31: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వానకాలంలో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో రాజేశ్వర్ ప్రజలకు సూచించారు. మండలంలోని చద్మల్‌తండా, నేరల్, నేరల్‌తండా గ్రామాల్లో ఆయన బుధవారం పర్యటించారు. నేరల్‌లో చేపడుతున్న పైప్‌లైన్ మరమ్మతు పనులను, నేరల్‌తండా శివారులో వన మహోత్సవంలో భాగంగా నాటిన మొక్కలను పరిశీలించారు. ఆయనవెంట పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

బస్సు, బైకు ఢీ : ఇద్దరికి గాయాలు

లింగంపేట, జూలై 31: మండలంలోని గాంధీనగర్ గ్రామం వద్ద బుధవారం ఉదయం ఆర్టీసీ అద్దె బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఇద్దరికి గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. లింగంపేట నుంచి కామారెడ్డి వైపునకు వెళ్తున్న బస్సు కామారెడ్డి నుంచి లింగంపేటకు వస్తున్న బైకును ఢీకొనడంతోఈ ప్రమాదం జరిగిందన్నారు. ప్రమాదంలో పోల్కంపేటకు చెందిన చాకలి భూమయ్య, చాకలి నరేందర్‌కు గాయాలైనట్లు తెలిపారు. వారిని కామారెడ్డి సర్కారు దవాఖానకు తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలి

లింగంపేట, జూలై 31: అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో నరేశ్ సూచించారు. లింగంపేటలోని కస్తూర్బా బాలికల పాఠశాలను ఆయన బుధవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. పాఠశాల ఎస్‌వో వాసంతి, ఏఏపీ కమిటీ సభ్యులు ఉన్నారు.

జనావాసాల్లోకి అడవి పందులు

లింగంపేట, జూలై 31: మండల కేంద్రంలో జనావాసాల్లోకి అడవి పందులు వస్తున్నాయని స్థానికులు తెలిపారు. మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా ఉన్న ఇండ్ల వద్దకు వచ్చాయన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్ పరిసరాలతోపాటు తహసీల్ కార్యాలయం, ఎస్సీ బాలుర వసతి గృహాల పరిసరాల్లో అడవి పందులు సంచరించినట్లు తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్ పరిసరాల్లో కామారెడ్డి, ఎల్లారెడ్డి ప్రధాన రహదారి పక్కన గల ఖాళీ స్థలంలో చెత్త, చికెన్ వ్యర్థాలు వేయడంతో వాటి కోసం అడవి పందులు వస్తున్నాయన్నారు. అవి దాడిచేసే అవకాశం ఉండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

బాన్సువాడ, జూలై 31 : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మున్సిపల్ చైర్మన్ గంగాధర్ బుధవారం అందజేశారు. ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రఫీక్, రమాదేవి, ఉదయ్‌గుప్తా, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

గాంధారిలో 85.4 మిల్లీమీటర్ల వర్షపాతం

నెమ్లి వాగులో నీటి ప్రవాహం

గాంధారి, జులై 31: గాంధారితోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. మండలవ్యాప్తంగా 85.4మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఏఎస్‌వో గణేశ్ బుధవారం తెలిపారు. చెరువులు, కుంటలు అలుగు పారుతుండగా.. గాంధారి, పొతంగల్, ముదెల్లి వాగులు నిండుగా ప్రవహిస్తున్నాయి. ఈ వర్షం పంటలను మేలు చేస్తుందని రైతులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి..

గాంధారి, జూలై 31: ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో రాజేశ్వర్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి, వాటిలో నివసించే వారికి సురక్షిత ప్రాంతాల్లో వసతి కల్పించాలని సూచించారు. సమావేశంలో ఎంపీవో లక్ష్మీనారాయణ, సీనియర్ అసిస్టెంట్ భక్తీయారుద్దీన్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దవాగులో భారీ నీటి ప్రవాహం..

లింగంపేట, జూలై 31: లింగంపేట పెద్ద వాగులో భారీ నీటి ప్రవాహం కొనసాగుతున్నది. ఎగువ ప్రాంతంలో ఉన్న గాంధారి మండలంలో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో పెద్ద వాగులో నీటి ఉధృతి బాగా పెరిగింది. పెద్దవాగులో నీటి ప్రవాహం పెరగడంతో స్థానికులు వాగును తిలకించడానికి తరలివస్తున్నారు. పెద్దవాగులోని నీరు పోచారం ప్రాజెక్టులోకి వెళ్తుంది.

నస్రుల్లాబాద్‌లో 76.6 మి.మీ. వర్షపాతం..

నస్రుల్లాబాద్, జూలై 31 : నస్రుల్లాబాద్ మండలంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి అంకోల్ వాగు, నెమ్లి వాగు వర్షపు నీటితో జోరుగా ప్రవహించాయి. మండలంలో సోమవారం 76.6 మి.మీ వర్షపాతం నమోదైందని ఏఎస్‌వో సాయిలు తెలిపారు.

పొతంగల్ కలాన్‌లో పొలాల్లో ప్రవహిస్తున్న వర్షపు నీరు

నిండుగా ప్రవహిస్తున్న లింగంపేట పెద్దవాగు

108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

నాగిరెడ్డిపేట, జూలై 31: మండలంలోని జలాల్‌పూర్ గ్రామానికి చెందిన భవానీ బుధవారం 108 అంబులెన్స్ వాహనంలో ప్రసవించినట్లు 108 సిబ్బంది సత్యం తెలిపారు. భవానీకి బుధవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఆమెకు నొప్పులు అధికం కావడంతో మార్గమధ్యంలో గాలీపూర్ వద్ద అంబులెన్స్ సిబ్బంది సాధారణ ప్రసవం చేశారు. భవానీ కుటుంబ సభ్యులు అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ సత్యం, పైలట్ అబ్దుల్ మొయిన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తల్లీ బిడ్డలను చికిత్స నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపర్చాలి

కామారెడ్డి రూరల్, జూలై 31 : విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపర్చాలని ఎంఈవో ఎల్లయ్య అన్నారు. జాతీయ సాధన సర్వేలో భాగంగా కామారెడ్డి మండలానికి చెందిన ఉపాధ్యాయులకు బుధవారం రెండో రోజు చిన్నమల్లారెడ్డిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సాయిరెడ్డి, రిసోర్స్‌పర్సన్లు ప్రమీల, శృతి, రజిని, మహేశ్ పాల్గొన్నారు.

హైవే పక్కన భారీ వాహనాలు నిలుపొద్దు

నోటీసులు అందజేస్తున్న పోలీసులు

బిచ్కుంద, జూలై 31: జాతీయ రహదారి పక్కన ఉన్న దాబా హోటళ్ల వద్ద భారీ వాహనాలను నిలుపవద్దని హోటళ్ల యజమానులకు ఎంపీవో అబ్బాగౌడ్, ఎన్‌హెచ్ ఏఐ మేనేజర్ మొయినుద్దీన్ సూచించారు. ఈ మేరకు బుధవారం వారికి నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దాబా హోటళ్ల వద్ద హైవేకు ఇరువైపులా భారీ వాహనాలను నిలుపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. హైవేకు ఇరువైపులా వాహనాలు నిలుపకుండా దాబా హోటళ్ల యజమానులు ఐదు రోజుల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు రాజు, శంకర్, హోటల్ యజమానులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

చద్మల్‌తండా శివారులో పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

గాంధారి, జూలై 31: మండలంలోని చద్మల్ తండా శివారులో రైతులు సాగు చేస్తున్న వానకాలం పంట